పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రానివ్వం

**అందురాలికి అండగా ఉంటాం**

**టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్లె రాజబాబు**



**పాయకరావుపేట పెన్ పవర్ ఆగస్టు 21 :** కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివ్వమని జిల్లా మాజీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గొర్లె రాజబాబు పేర్కొన్నారు. ఇటీవల కొన్ని సాంకేతిక కారణాలవల్ల పాయకరావుపేట గ్రామానికి చెందిన ఒక అంధురాలి పెన్షన్ తీసివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి సి చానల్లో ప్రచురించబడిన అంధురాల ఆవేదన చూసి స్పందించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్ఫూర్తితో తనకు పింఛన్ వచ్చేంతవరకు తన సొంత నిధులతో ప్రతి నెల 6000 రూపాయలు అందిస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్లె రాజబాబు పేర్కొని ఈ నెలకు గాను 6000 రూపాయలు అందజేశారు. అదేవిధంగా అందురాలికి సాంకేతిక లోపాలను సరిచేసి పింఛను వచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జి, భజంత్రీల శివ, పెప్సీ శీను తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు గెడ్డం బుజ్జిని పరామర్శించిన భార్గపూడి క్రాంతి





**పాయకరావుపేట పెన్ పవర్ ఆగస్టు 21 :** పాయకరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి నీ ముద్రగడ పద్మనాభం కుమార్తె జనసేన పార్టీ నాయకురాలు భార్గపూడి క్రాంతి పరామర్శించారు. ఈ మేరకు ఇటీవల హైదరాబాదులో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన ఆరోగ్యం పై చర్చించారు. తద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి నాయకులు గెడ్డం బుజ్జి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రభుత్వం ప్రజలకు సేవలు, సర్వీసులు నిర్ణీత గడువులోగా అందించాలి





- ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు చేపట్టాలి
- నిర్ణీత సమయంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్ట్ 20 :** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సర్వీసులు నిర్ణీత గడువులోగా అందించాలని, అదే విధంగా ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ రెవిన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశిం చారు. సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీలను క్షేత్రస్థాయి లొ పరిశీలన చేసి దరఖాస్తులను బియాండ్ ఎస్ ఎల్ లొ పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పి.జీ.ఆర్.ఎస్ అర్జీలు, అందరికీ ఇండ్లు, భూముల క్రమబద్ధీకరణ, భూ సర్వే , కోర్టు కేసులు, అన్నదాత సుఖీభవ, రేషన్ పంపిణీ, మ్యుటేషన్లు, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూళ్లు, ఇంటి స్థల దరఖాస్తుల పరిశీలన, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు తో కలిసి కలెక్టరేట్ మినీ కన్ఫరన్స్ హాల్ నుండి, ఆర్డీఓ లు, తహసీల్దార్లు, ఉప తహసీల్దార్ల మండల సర్వేయర్లతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలు యొక్క ఎండార్సుమెంటు కాపీని అర్జీదారునికి అందించాలని తెలిపారు. సోమవారం పీజిఆర్ఎస్ కు అందే అర్జీలకు మంగళవారం నాడు క్షేత్ర పరిశీలన చేసి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించా లని ఆదేశించారు. అర్జీల పరిష్కారం, శాఖాపరంగా అందిస్తున్న సేవలకు సంబంధించి ప్రజాబిప్రాయం అనుకూలంగా ఉండేటట్లు పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ ఇంటి స్థలం కోసం వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలకు అనుగుణంగా అర్హుడైన ప్రతి లబ్ధిదారులను యొక్క వివరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి దరఖాస్తు దరఖాస్తులు పెండింగ్ కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులను ఈ వారం రోజుల్లోగా పరిశీలించాలని ఆదేశించారు. వివాదం లేని ఆక్రమిత ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణం చేసి క్రమబద్ధీకర ణతో కొరకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వివరాలను పరిశీలించి వెంటనే క్లోజ్ చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కోసం ఇంకా ఏమైనా దరఖాస్తులు పెండింగ్ గా ఉంటే దానికి గల కారణం పరిశీలించి ఆధార్ సీడింగ్ వంటి కార్యక్రమాలను పూర్తి చేసి రైతులకు డబ్బులు పడేవిధంగా సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. రేషను షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. దివ్యాంగులు, వృద్దులకు వారి ఇంటివద్దనే సరుకులు డీలర్లు అందించాలని, వారికి పంపిణీ శతశాతం పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూళ్లు ఆగస్టు నాటికి పూర్తిచే యా లని అన్నారు. ఎ.పి. సేవా సర్వీసులు, మ్యుటేషన్లు, సర్వే తదితర అంశాలకు సంబంధించిన పెండింగు పనులను వెంటనే పూర్తిచేయాలని, నిర్ణీత కాలంలో సర్వీసులను ప్రజలకు అందించాలని తెలిపారు. భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి చేయుటకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు పరిశీలించాలని, బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలో లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఇంటి స్థలం కోసం వచ్చే దరఖాస్తులు పరిశీలించి అర్హులను గుర్తించాలని అదేవిధంగా, అనర్హులు ఉన్నట్లయితే దానికి గల కారణాలను క్షుణ్ణంగా ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. భూ సర్వే విభాగం అధికారులు లక్ష్యానికి అనుకూ లం అనుకూలంగా పేర్కొన్న అన్ని గ్రామాల్లో గ్రామ బౌండరీ ఫిక్సేషన్ పనులు ప్రారంభించా లని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నాటికి అన్ని రకాల రెవెన్యూ సేవలను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి,
కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్ సుబ్బ లక్ష్మి , జిల్లా సప్లయి అధికారి కె.ఎల్.ఎన్.మూర్తి, కలెక్టరేట్ పరిపాలన, భూ పరిపాలన, సమన్వ య విభాగాల పర్యవేక్షకులు, వీడియో కాన్ఫి రెన్స్ ద్వారా ఆర్డీఓ లు తహశీల్దార్లు, ఉపత హశీల్దార్లు, మండల సర్వేయర్లు హాజరయ్యారు.

# ఓపెన్ డ్రింకింగ్' కేసుల్లో కమ్యూనిటీ సర్వీసును శిక్షగా విధించేలా చూడాలి





**గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 20** :విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషను ల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో ఆగస్టు 20న జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంత ర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాద కేసుల ను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - న్యాయ స్థానాల్లోని ట్రయల్ కేసుల్లో సాక్షులు, మధ్యవర్తులు తమ సాక్ష్యాలను చెప్పే విధంగా వారిని ముందుగా బ్రీఫ్ చేయాలని, న్యాయ స్థానాలను సంబంధిత ఎస్ఐలు, సిఐలు తరు చూ సందర్శిస్తూ, వివిధ కేసుల్లో ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును గమనిస్తుండాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. పోక్సో కేసుల్లో బాధితురాలి వయస్సును నిర్ధారించేం దుకు పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాల యాల నుండి జారీ చేసిన ధృవ పత్రాలను పొందాలన్నారు. పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులను తాము సూచించిన అధికారులు మాత్రమే విచారణ చేసి, నివేదికలను ఎస్పీ కార్యాలయా లకు నిర్దిష్ట సమయంలోగా పంపాలన్నారు. 7సం.లు కంటే ఎక్కువ శిక్షలువడే కేసుల్లో నేర స్థలంను రీజనల్ ఫోరెన్సిక్ అధికారులు సం దర్శించి, ఆధారాలను సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు వివరాలను ఈ-సాక్ష్య యాప్లోను,సిసిటిఎన్ఎస్లో ఎప్పటి కప్పుడు అప్లోడు చేయాలన్నారు. 7సం.లు కంటే తక్కువ శిక్షలు విధింపబడే కేసుల్లో దర్యాప్తును 60 రోజుల్లోను, 10 సం.లు కంటే ఎక్కువ శిక్షలు విధింపబడే కేసుల్లో 90 రోజు ల్లోను దర్యాప్తు పూర్తి చేసి, నిందితులపై అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. పోలీసు స్టేషనుల్లోను, స్టేషను పరిధిలో ఏర్పా టు చేసిన సిసి కెమెరాలు సక్రమంగా పని చేసే విధంగా చూడాలన్నారు. చర్చిలు, మసీదులు, దేవాలయాలు, ముఖ్య కూడళ్ళులో మరిన్ని సిసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నేరాలు జరగకుం డా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్స్ మరియు కాలేజ్లో ఈగల్ క్లబ్స్, శక్తి వారియర్స్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా విద్యార్థినులు ఆత్మరక్షణకు అవసర మైన సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పించే విధంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులును జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు, మహిళలు,
విద్యార్థినులకు శక్తి యాప్ పట్ల అవగాహన కల్పించాలని, వారి మొబైల్స్ లో శక్తి (ఎస్.ఓ. ఎస్) డౌన్లోడు చేసేందుకు ప్రత్యేకంగా మహిళా సంరక్షణ పోలీసులను వినియోగించాలన్నారు. సంబంధిత న్యాయమూర్తులతో మాట్లాడి ఓపెన్
డ్రింకింగు కేసుల్లో కమ్యూనిటీ సర్వీసును నిందితులు చేపట్టే విధంగా శిక్షలు విధించేలా చూడాలన్నారు. స్పెషల్ నైట్ రౌండు విధులు నిర్వహించే పోలీసు అధికారులు రాత్రి వేళల్లో షాపులను త్వరితగతిన క్లోజ్ చేయించాలని, సహేతుకరమైన కారణం లేకుండా పట్టణాల్లో ఎవ్వరూ తిరగకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశిం చారు. రాబోయే లోక్ అదాలత్ ను దృష్టిలో పెట్టుకొని, ఎక్కువ కేసులు లోక్ అదాలత్లో డిస్పోజ్ అయ్యే విధంగా ప్రణాళికలు రూపొం దించాలన్నారు. గణేష్ ఉత్సవాల్లోఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైనులో దరఖాస్తు చేసుకున్న ఉత్సవ కమిటీలకు అనుమతులు మంజూరు చేయా లని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, ఎన్.డి.పి.ఎస్. కేసుల్లోని నిందితులపై ఫైనాన్సి యల్ దర్యాప్తు చేపట్టాలని, పశువుల అక్రమర వాణ, కోడి పందాలు, జూదాలు నిర్వహించ కుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.వివిధ పోలీసు స్టేషన్లులో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, సైబరు నేరాలు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్ఫోర్సుమెంటు కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండు టకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు దిశా నిర్ధేశం చేసి, సకాలంలో అభియోగ పత్రా లు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. వివిధ పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్ అదాలత్లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుట లోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్ కేసుల వివరాలను నకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీని వాసరావు, బొబ్బిలి జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు, మహిళా పిఎస్ డీఎస్పీ ఆర్. గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీర కుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.



# నగరంలో అన్ని జోన్లలో "ఈట్ రైట్ క్యాంపైన్" ద్వారా విస్తృతంగా తనిఖీలు






**ఆహార ఉత్పత్తులలో నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు**

**-జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 20 :** విశాఖ నగర ప్రజల ఆరోగ్య పరి రక్షణ దిశగా జీవీఎంసీ ఏర్పాటు చేసిన ఎస్ హెచ్ ఈ టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్) నగరంలో అన్ని జోన్లలో "ఈట్ రైట్ క్యాంపైన్" ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, ఆహార ఉత్పత్తులలో నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుచున్న వని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

నగరంలో ప్రతి జోన్ పరిధిలో 2 ఎస్ హెచ్ ఈ టీమ్స్ చొప్పున మొత్తం 16 ఎస్ హెచ్ ఈ టీమ్స్ ను ఈట్ రైట్ క్యాంపైన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ హెచ్ ఈ టీమ్స్ నగరంలోని హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించని వారి నుండి, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 8 జోన్లలో 76 చోట్ల ఆహార తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అలాగే 71 హోటళ్లకు, రెస్టారెంట్లకు, ఆహార విక్రయ కేంద్రాల కు నోటీసులు ఇవ్వగా 50 చోట్ల ఇప్పటికే రూ.68,600/- అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. 1వ జోన్ లో 8 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ.21,0 00/-, 2వ జోన్ లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 10,000/-, 3వ జోన్ లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 5 చోట్ల రూ 21,000/- , 4వ జోన్ లో 10 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 11,000/-, 5వ జోన్ లో 11చోట్ల తనికెళ్ల నిర్వహించి 3 చోట్ల రూ.4,000/-, 6వ జోన్ లో 7 చోట్ల తనిఖీలు నిర్వహించి 6 చోట్ల రూ 7,800/-, 7వ జోన్ లో 6 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ 1300/-, 8వ జోన్ లో 12 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 11,000/- లు అపరాధ రుసుములు వసూలు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ ఎస్ హెచ్ ఈ టీమ్స్ లు నిరంతరం తనిఖీలు నిర్వహించ డం ద్వారా వ్యాపారస్థులు అప్రమత్తతో అవగాహన కలిగి ఉంటున్నారన్నారు. పూర్తిగా ప్రజల ఆహార భద్రతతో పాటు, ప్లాస్టిక్ నియంత్రణ దిశగా వ్యాపారస్థులలో మార్పును ఈ ఎస్ హెచ్ ఈ టీమ్స్ తీసుకువస్తాయని, తద్వారా విశాఖ నగరం ప్లాస్టిక్ రహిత విశాఖ నగరంగా, పర్యావరణహిత విశాఖ నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి కృషి చేస్తుందని కమిషనరు తెలిపారు.నగరంలో ఆహార విక్రయ దారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రతతో పాటు వారు విక్రయించే ఆహార ఉత్పత్తులపై నాణ్యత కలిగి ఉండాలని, ఆహార ఉత్పత్తులలో కల్తీ, అలాగే నిషేధిత ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, అలా నాణ్యత పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు ఇతర ఆహార విక్రయ కేంద్రాలను సీజ్ చేయడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## లబ్బూరు ఏకలవ్య పాఠశాల స్కూల్ యజమాన్యం, ఆ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.



**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 20 :** ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాల కనీస సౌకర్యాలు, భవనాలు పూర్తి కాకుండా విద్యార్థులను ఆ పాఠశాలలో తరలించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న స్కూల్ యాజమాన్యం మరియు ఆ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వారు మాట్లాడుతూ: విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు అధికారులకు ప్రాధేయపడి అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించవద్దని చెప్పిన వినకుండా విద్యార్థులను లబ్బరు పాఠశాలకు తరలించడంతో అసంపూర్తి భవనాలు, వర్షాలు పడుతుండడంతో రూముల్లో నీరు కారిపోయి, మరియు నీరు లేక సకాలంలో భోజనాలు పెట్టక, వర్షపు నీరు సేకరించి వంటలు వండాలని, స్కూల్ యాజమాన్యం చెప్పినట్టు అర్థాకలతో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘానికి ఫిర్యాదు చేశారని వారు అన్నారు. అసంపూర్తి భవనాలకు విద్యార్థులం తరలించి విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న, స్కూల్ యాజమాన్యం సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవాలని, మరియు ఇక్కడ స్కూల్ విషయాలు బయట చెప్పితే బాగుండదని విద్యార్థులకు భయభ్రాంతుల గురిచేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులైన వికలాంగుల పింఛన్లపై కఠిన చర్యలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 20)** :అనర్హులైన వికలాంగుల పింఛన్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఉదయం మాట్లాడుతూ అర్హత లేకపోయినా ఇప్పటివరకు వికలాంగుల పింఛన్లు పొందిన వారిని గుర్తించడమే కాకుండా, వారికి తప్పుడు సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు లక్షమంది అనర్హులైన వికలాంగులు గుర్తించబడ్డారని వెల్లడించిన ఆయన, ఈ విషయమై రెండునెలల క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాసినట్టు వివరించారు. నిబంధనల ప్రకారం 40 శాతం పైగా వైకల్యం ఉన్నవారికే పింఛన్లు రావాలని, అంతకంటే తక్కువ ఉన్నవారిని అనర్హులుగా గుర్తించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 4,148 మంది వికలాంగుల పింఛన్లను పునఃపరిశీలించగా, అందులో 120 మందిని ఆరోగ్య పింఛన్లకు ఎంపిక చేసినట్టు, 679 మందిని వృద్ధాప్య పింఛన్లకు మార్చినట్టు తెలిపారు. అలాగే 3,349 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేయబడ్డాయని వివరించారు. అనర్హులుగా గుర్తించబడిన వారిలో నిజంగా అర్హత కలిగినవారు తాజా వైద్య ధృవపత్రాలు సమర్పించి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. రద్దయిన పింఛన్లపై ప్రభుత్వం నెలకు రూ. 2.94 కోట్లు, ఏటా రూ. 35.28 కోట్లు వెచ్చిస్తోందని స్పీకర్ తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మాత్రమే 742 మందిని అనర్హులుగా గుర్తించగా, వారిలో 8 మందికి ఆరోగ్య పింఛన్లు, 114 మందికి వృద్ధాప్య పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు. మిగతా 670 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేయబడినట్టు తెలిపారు. వీరందరికీ నెలకు రూ. 40.20 లక్షలు, ఏటా రూ. 4.82 కోట్లు, ఐదేళ్లకు రూ. 124 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లింపులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని స్పీకర్ వ్యాఖ్యానించారు. అర్హత లేకపోయినా గత ఐదేళ్లుగా ప్రభుత్వ నిధులను వాడుకున్నవారిపై, వారికి సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. అర్హులైన వారు ఈ నెల 15వ తేదీలోపు వైద్య ధృవపత్రాలు సమర్పించాలని కూడా ఆయన స్పష్టం చేశారు.

## పెరుగుతున్న గోదావరి ఉధృతి

- అధికార యంత్రాంగం అంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** గోదావరి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం గోదావరి నీటి ఉధృతి అధికంగా ఉన్నందున రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా చెపడుతున్న ముందస్తు చర్యలపై ఎఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, రంపచోడవరం సబ్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, పోలవరం పిఐపి.ల్ ప్రత్యేక కలెక్టర్, జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు, తహసీల్దార్, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు ముందుగా ముంపుకు గురైయ్యే మండలలైన రంపచోడవరం, చింతూరు, విఆర్ పురం మండల తహసీల్దార్లతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా సిద్ధంగా ఉండాలని ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. మందులు అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైనచోట్ల లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కావలసిన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, కావలసిన జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.

సంబంధిత అధికారులు నేరుగా గ్రామాలకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వరం పరిష్కరించాలని, ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. రెండవ ప్రమాద హెచ్చరికకు ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ టెలికాన్ఫెరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, చింతూరు ఎఎస్పి, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, వివిధ శాఖల అధికారులు సంబంధిత మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్ లు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం టిడిపి కేంద్ర కార్యాలయం లో వినతులు స్వీకారిస్తున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 20:**రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాద్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత వేతనాలు అందజేయాలి

**ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణ**

**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**



**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** ,2024-2025 ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణలో నిర్దేశిత వేతనాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు.

బుధవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) సమావేశ మందిరంలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి దినసరి వేతనాల స్థిరీకరణ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఎన్.ఎమ్.ఆర్ టెక్నికల్/ నాన్ టెక్నికల్ వేతనాలు స్థిరీకరించారు. నాన్ టెక్నికల్ స్కిల్డ్ రూ 629/- సెమీస్కిల్డ్ రూ. 524/-, అన్ స్కిల్డ్ రూ. 472/- గా స్థిరీకరణ చేయగా, టెక్నికల్ ఐటిఐ క్వాలిఫికేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ 739/-, ఎల్సిఈ / ఎల్ఎమ్ఈ / ఎల్ఈఈ వర్క్ ఇన్స్పెక్టర్కు రూ. 1022/- బిఈ ( సివిల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్)కు రూ. 1315/- లుగా స్థిరీకరణ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ స్థిరీకరణ జూలై 1, 2024 నుండి జూన్ 30, 2025 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం వర్తిస్తుందన్నారు.

ఈ సమావేశానికి లేబర్ ఆఫీస్ సహాయ కమిషనర్ టి సుజాత, ముఖ్య ప్రణాళిక అధికారి పి ప్రసాద్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. టి ప్రతాప్, ఇరిగేషన్ ఎస్సీ ఆర్. నాగేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి డా. ఎమ్ తులసి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎ ప్రేమ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలి



**జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ**



**పాడేరు,పెన్ పవర్, ఆగష్టు 20:** సెప్టెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు పాండిచేరిలో జరుగనున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన పాడేరు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వంతలి సింహాచలం, పాతుకోట రాజశేఖర్, తలారిసింగి సిఎహెచ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గల్లెల రామ్ చరణ్, బుల్లేరి చంద్రశేఖర్ క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు.

## మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ.**




**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి అని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ పథకంలో జిల్లాలో పాడేరు మండలం ముంతమామిడి గ్రామంలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన భవనం (మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్) బుధవారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. భవన నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ భవనం ఒక మోడల్ భవనంగా తీసుకుని జిల్లాలో మిగిలిన భవనాలు నిర్మాణం చేపట్టాలన్నారు. కావలసిన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. భవనంలో మల్టీ పర్పస్ హాలు, అంగన్వాడి సెంటర్, ఈఎన్ఎం సబ్ సెంటర్ ఉంటాయని, భవనం వాడుకలోకి రావడానికి కావలసిన సిబ్బందిని సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈ పర్యటనలో పాడేరు ట్రైబల్ వెల్ఫేర్ ఎఈ దుర్గాప్రసాద్, మినుములూరు డాక్టర్, వనుగుపల్లి పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

## ఆర్వీ నగర్‌లో సెల్ టవర్ నిర్మాణం కోసం పీవోకు వైఎస్సార్సీపీ వినతిపత్రం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్వి నగర్ గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్ ఏర్పాటు చేయాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి (పీవో) వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ, జీకే వీధి గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ సచివాలయము, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏపీఎఫ్‌డీసీ కార్యాలయాలు వంటి కీలక శాఖలు ఉన్నప్పటికీ, నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగులు, గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సెల్ టవర్ ఏర్పాటుతో గ్రామానికి నాణ్యమైన నెట్‌వర్క్ సేవలు లభిస్తాయని, తద్వారా ప్రజల అవసరాలు తీర్చవచ్చని తెలిపారు. ఆర్ వి నగర్ గ్రామానికి నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని పీవోకు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు.





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.**

**భవిష్యత్తులో రామనాయుడుకి మంచి స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చిన పంచకర్ల.**

**లంకెలపాలెం (పెన్ పవర్ )ఆగస్టు 20:** జీవీఎంసీ 85 వార్డు ఈ మర్రిపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు బుధవారం డిఆర్ఎన్. ఫ్రైడ్ లేఅవుట్లో ఘనంగా జరిగాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దుళ్ళ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని పూల బొకే అందజేసి సాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు అభిమానులు పంచకర్ల సమక్షంలో దుళ్ళ తన జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం దుళ్ళ రామనాయుడును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న దుళ్ళ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో తరించాలని ఆకాంక్షించారు. రామనాయుడుకి తనకు దశాబ్ద కాల స్నేహం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రామనాయుడి రాజకీయ భవిష్యత్తుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంచి స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు దొల్ల రామనాయుడు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

మండలంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనాయుడుకి జన్మదిన కుశుభాకాంక్షలు. మాజీ మండల అధ్యక్షులు పైలా జగన్నాథ రావు, మాసవరపు అప్పలనాయుడు, పరవాడ మండలం జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, మండల తెలుగుదేశం జనసేన పార్టీల అధ్యక్షులు వియ్యపు చిన్నా, బొద్దపు శ్రీను కాసులు, వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు వర్రీ పరదేశి నాయుడు, సుందరపు శ్రీనివాసరావు, మోటూరు సన్యాసినాయుడు, బలిరెడ్డి అప్పారావు, జర్రిపోతుల అప్పారావు, గొల్లవిల్లి పైడిరాజు, కరణం నర్సింగరావు, మడక రమణ, చింతకాయల ముత్యాలు, ఇందల వెంకటరమణ, శివ, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు చిరికి లోకేష్, డాక్టర్ ఎండి రాజు, బాబు, జగదీష్, గణేష్, నందవరపు రాము, డిఆర్ఎన్ యూత్ సభ్యులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు దుల్లా రామనాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



# ఆర్పీ కుటుంబానికి వాసుపల్లి రూ.5000 చేయూత



**మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 20 :**పేదల పెన్నిధి, దక్షిణ పేద ప్రజల ఆపద్బాంధవు డు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తూర్పు కాపుకు చెందిన ఆర్. పి కుటుంబానికి రూ. 5000 చేయూతనందించారు. తన నిర్విరా మ ఆర్థిక సహాయంలో భాగంగా 35 వార్డులో తూర్పు కాపు కులానికి చెందిన ఆర్పి చందక పైడిరాజు భర్త చందక కర్నూ వెంకట్రావు ఇటీవల అకాల మృతి చెందడంతో వాసుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఏ సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ఈ సందర్భంగా వాసు పల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం సర్వసాధారణం అన్నారు. కిడ్నీ సమస్యతో కొన్నేళ్లుగా మంచాన పడి భర్త మృతి చెందడం పట్ల విచారకరమన్నారు. మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన పరిస్థితు లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆర్పి పైడ్రాజుకు వాసుపల్లి ధైర్యం చెప్పారు. తన సొంత నిధులతో దక్షిణ నియోజకవర్గ పేద ప్రజలకు తోచిన సహాయం అందించి అండగా నిలవడం తన బాధ్యతని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆదివిష్ణు రెడ్డి , సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు(బుజ్జి ), సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్ల విజయ్ (బుజ్జి ) తదితరు లు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన జనసేన నాయకులు మధు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:** పాడేరు ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హుకుంపేట మండలం తడీగిరి పంచాయితీకి చెందిన గొప్పుగరువు గ్రామ నివాసి వర్ధన్ బాబురావును గూడెం కొత్త వీధి మండలం జనసేన పార్టీ వంచుల పంచాయతీ అధ్యక్షులు కూడ మధు కుమార్ పరామర్శించారు. ఆసుపత్రికి ప్రత్యేకంగా వెళ్లిన మధు కుమార్, బాబురావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన బాబురావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వంచుల గ్రామంలో రైతులకు అవగాహన కలిగించిన “పొలం పిలుస్తోంది” సదస్సు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల గ్రామ పంచాయతీ లో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం అంతర్గతంగా రైతు సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు పశు సంవర్ధక శాఖల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయంపై ఏపీ సీఎన్ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) సిబ్బంది చాలా విపులంగా వివరించారు. మానవ ఆరోగ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా సాగు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. రైతులు రసాయన ద్రవ్యాలను తగ్గించి ప్రకృతి విధానాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనపల కాసులమ్మ,మండల టీడీపీ అధ్యక్షులు పొత్తురు కొండలరావు,వైసీపీ నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో మంచి స్పందన కలిగించిందని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.ద

# పాడేరు , ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ ముగింపు దినోత్సవం ఘనంగా నిర్వహించారు,





**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 20:** దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి గారు మాట్లాడుతూ ఒక్క 1 నుండి 19వ సంవత్సరం వయసుగల పిల్లలందరికీ నిలుపురుగుల నిర్మాణం కోసం భారతదేశము జాతీయ నులిపురుగుల దినోత్సవం పాటిస్తుందని తెలియజేశారు. నులిపురుగుల వలన పిల్లల శారీరిక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం మీద పడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెంజ్ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ నులిపురుగుల లక్షణాలు గూర్చి వివరించారు, కడుపునొప్పి వికారము వాంతులు విరోచనాలు ఆకలి లేకపోవడం బరువు తగ్గడం బలహీనత అలసట నిద్రలేమి వంటి లక్షణాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ %.చీ% రసూల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు జువాలజీ విభాగ అధిపతి దామోదర్ రావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి గౌరీ శంకర్ పిడి ప్రసాద్ నాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీ ప్రధానోపాధ్యాయునికి ఘనసన్మానం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు20:** మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తే బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శెట్టి ప్రభుదాసుని బుధవారం డౌనూరు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ–ఈ పాఠశాల అన్ని విధాల అభివృద్ధి చెందటానికి హెచ్ఎం ప్రభుదాస్ విశేషంగా కృషి చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సక్రమ హాజరుకు, విద్యార్థుల సరైన విద్యా ప్రమాణాలు సాధించడానికి ప్రభుదాస్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచే వారని, పాఠశాలకు అవసరమైన భవనాలు మంజూరుకు చాలా కృషి చేసి, నాడు నేడు పనులు కూడా సక్రమంగా చేసి విద్యార్థులకు చక్కని సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ ప్రాంతంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుదాస్ అన్నారు. ఇక్కడ పనిచేసిన కాలంలో సిబ్బంది, గ్రామస్తులు ,నాయకులు,విద్యా కమిటి సభ్యులు చక్కగా సహకారం అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి రవికుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

# పంటల స్థితిగతులపై పరిశీలన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటల స్థితిగతులను సమీక్షించేందుకు మరియు రైతులకు తగిన సలహాలు అందించేందుకు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు,జోగారావు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి జీకే వీధి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేపట్టారు. పెదవలస,సాగులు, బూసులు,తూరు మామిడి, సంపెంగ గొంది,ఎర్ర చెరువులు, రింతాడ, దుచ్చెరపాలెం మరియు ఏబులం గ్రామాల్లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, రాగి, తీపి దుంప, పసుపు తదితర పంటల పలు దశలను పరిశీలించారు. కొన్ని చోట్ల వరి పొలాల్లో కట్టలు తెగి నీరు ప్రవహించినా, పంట నష్టమేమీ పెద్దగా కనిపించలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం గాలిలో తేమ శాతం అధికంగా ఉండటంతో పాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఈ వాతావరణ పరిస్థితుల వలన 15%–%30 రోజుల వయసు ఉన్న రాగి పంటలో అగ్గి తెగులు విస్తరిస్తోందని గుర్తించారు. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, తీపి దుంప పంటపై పురుగుల ప్రభావం కనిపించి ఆకులపై రంధ్రాలు ఏర్పడినట్టు గుర్తించి, నివారణకు లీటరు నీటికి 5%–%10 మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు. ఈ క్షేత్ర సందర్శనలో జీకే వీధి ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు సింహాచలము, సౌందర్య,వెటర్నరీ అసిస్టెంట్ బేర బాలయ్య మరియు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యు.చీడిపాలెం పిహెచ్సిలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 20 :**మండలంలోని మారుమూల యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. హేమంత్ చౌదరి, మరియు సిబ్బంది మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత తోనే దోమల నివారణ సాధ్యమని, కావున ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, తద్వారా దోమలను నియంత్రించుకోవాలని కోరారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జలుమూరి ఆనంద్, హెచ్ వి లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ గంగరాజు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల స్థితిగతులపై పరిశీలన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటల స్థితిగతులను సమీక్షించేందుకు మరియు రైతులకు తగిన సలహాలు అందించేందుకు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు,జోగారావు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి జీకే వీధి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేపట్టారు. పెదవలస,సాగులు, బూసులు,తూరు మామిడి, సంపెంగ గొంది,ఎర్ర చెరువులు, రింతాడ, దుచ్చెరపాలెం మరియు ఏబులం గ్రామాల్లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, రాగి, తీపి దుంప, పసుపు తదితర పంటల పలు దశలను పరిశీలించారు. కొన్ని చోట్ల వరి పొలాల్లో కట్టలు తెగి నీరు ప్రవహించినా, పంట నష్టమేమీ పెద్దగా కనిపించలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం గాలిలో తేమ శాతం అధికంగా ఉండటంతో పాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఈ వాతావరణ పరిస్థితుల వలన 15%-%30 రోజుల వయసు ఉన్న రాగి పంటలో అగ్గి తెగులు విస్తరిస్తోందని గుర్తించారు. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, తీపి దుంప పంటపై పురుగుల ప్రభావం కనిపించి ఆకులపై రంధ్రాలు ఏర్పడినట్టు గుర్తించి, నివారణకు లీటరు నీటికి 5%-%10 మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు. ఈ క్షేత్ర సందర్శనలో జీకే వీధి ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు సింహాచలము, సౌందర్య,వెటర్నరీ అసిస్టెంట్ బేర బాలయ్య మరియు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లి చెంతకు తప్పిపోయిన బాలికలు

**పోలీసులు భద్రంగా అప్పగింపు**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 20 :**విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతంలో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను పోలీసులు భద్రంగా వారి తల్లి చెంతకు చేర్చారు. గవర కంచరపాలెం నివాసితురాలైన గేదెల రేఖ, రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఒక స్టాల్‌లో పని చేస్తుంటారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయం లో విధులకు వెళ్లిన ఆమె, తన కుమార్తెలు గేదెల శృతి (9), గేదెల ప్రీతి (10)లను ఇంట్లో ఉంచి వెళ్లింది. రాత్రి 11 గంటలకు ఇంటికి చేరుకున్న రేఖ, పిల్లలు ఇంట్లో లేకపోవడం గమనించి సమీప ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా ఫలితం లేకపోవడంతో వెంటనే కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి, బాలికల ఫొటోలు, వివరాలను వాట్సాప్ గ్రూప్‌లలో పంచి గాలింపు ప్రారంభిం చారు. ఇదిలా ఉండగా, ఆర్.పి.పేట రైల్వే ట్రాక్ సమీపంలోని జిమ్ ఆవరణలో సంచరిస్తున్న బాలికలను స్థానిక మహిళ సబీనా గుర్తించి, ఎందుకు బయట ఉన్నారని ప్రశ్నించారు. ఒక మొబైల్ ఫోన్ పోయిందని, తల్లి మందలిస్తుంద ని భయంతో బయటకు వచ్చామని బాలికలు తెలిపారు. సబీనా వెంటనే విషయాన్ని అంగ న్వాడీ టీచర్ ఎస్. సుశీలకు తెలియజేయగా, రాత్రి సమయం కావడంతో చిన్నారులను తాత్కాలికంగా తనింట్లో ఉంచాలని, ఉదయం పోలీసులకు అప్పగిద్దామని ఆమె సూచించారు.

మంగళవారం ఉదయం సచివాలయ ఎం.ఎస్. కె.కి సమాచారం అందించడంతో, అప్పటికే బాలికలు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందినట్లు గుర్తించారు. వెంటనే కంచరపాలెం సీఐ రవికు మార్ నేతృత్వంలో పోలీసులు బాలికలను సురక్షితంగా వారి తల్లి గేదెల రేఖకు అప్పగించారు.

పోలీసుల అప్రమత్తత, స్థానికుల సహకారం వల్ల ఇద్దరు చిన్నారులు సురక్షితంగా తల్లిని చేరడం ఆనందం వ్యక్తం చేశారు.

## పారిశ్రామిక ప్రాంతం లో చవితి సంబరాలు మొదలు



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 20** జి వి యం సి 69 వ వార్డు తుంగలం గ్రామంలో శ్రీ విజయరామ స్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక చవితి మహోత్సవాలు ఈ కాకి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి తుంగలం యూత్ వారు అత్యంత వైభవంగా పందిలాట మహోత్సవం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో తుంగలం గ్రామ పెద్దలు నాయకులు మహిళలు రెడ్డి తుంగలం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చాపగడ్డ కుమ్మరవీధి రోడ్డు దురవస్థ౫% వర్షాలు కురిస్తే గ్రామస్థుల కష్టాలే ఎక్కువ







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని చాప గడ్డ కుమ్మర వీధి గ్రామ రహదారి వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇప్పటికే మట్టి రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో విద్యార్థులు, గ్రామస్థులు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఎదురవుతోంది. గ్రామ రహదారి సమస్యపై అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో జీకే వీధి మండల పేసా కార్యదర్శి గబులంగి గణేష్ మాట్లాడుతూ, "ఇదంతా చూసే నాథుడు లేకపోవడం బాధాకరం. అత్యవసర సమయంలో ఆరోగ్య సమస్యలు ఎదురైనా 108 అంబులెన్స్ అందుబాటులోకి రాదు. డోలు సహాయంతోనే రోగులను తరలించాల్సిన పరిస్థితి ఉంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఈ రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, స్థానిక అధికారులను కోరుతున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం-సిఐటియు






**అరకులోయ పెన్ పవర్ 20:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుజె. భగత్ రాం పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు అరకులోయ మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సాగర ప్రభుదాస్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. భగత్ రాం మాట్లాడారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను రక్షించాల్సిన బదులు, ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాలు, నిర్ణయాలు కార్మిక వర్గాలను దెబ్బతీస్తున్నాయని ఆయన విమర్శించారు. పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని దీంతో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా నష్టం పోతున్నారని అన్నారు. తక్షణం అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేస్ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు కేంద్రంలో బిజెపి విధానానికి నిరసనగా జరిగిన సమ్మెను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ కార్మికులకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా నాలుగు లేబర్ కోట్లు తక్షణం రద్దు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ"కార్మికుల శ్రేయస్సు కోసం పోరాడుతున్న సిఐటియు, కార్మిక హక్కులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు ఉద్యమాలను మరింత బలపరుస్తుంది. ప్రభుత్వాల అన్యాయ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఏకతాటిపైకి రావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రంగాల ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు దామోదర్, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు ప్రభుదాసు, శ్రీను, ఐకెపి వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్ని, ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి, ప్రభాకర్, హాస్పటల్ వర్కర్స్, తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈసీ పై రాహుల్ గాంధీ న్యాయపోరాటం సహేతుకమైనదే.

**కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు.**



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 20.పెన్ పవర్.**ఓటర్ల జాబితాలో లోపాలపై లోక్ సభలో ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ పార్టీఅగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన మొదలుపెట్టిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసి) విశ్వాసనీయతతో కూడిన సమాధానం చెప్పాల్సింది పోయి. అఫిడవిట్ దాఖలు చేయాలనీ లేదా క్షమాపణ చెప్పాలని'అల్టీమేటం'జారీ చేయటం విశ్వాస రాహిత్యాన్ని ప్రదర్శించడమే అవుతోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో - ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు వాపోయారు. ఈ మేరకు బుధవారం ఆయన నియోజకవర్గ కేంద్రం కురుపాంలో విలేకరులతో మాట్లాడుతూ. బీహార్ లో ఓటర్ జాబితాల నిశిత పరిశీలన(ఎస్.ఐ.ఆర్) ప్రహసనం పై రాహుల్ గాంధీ ఆందోళన వాస్తవలకు అద్దం పడుతోందని,ముసాయిదా ఓటర్ల లిస్టులోంచి తొలగించిన వారి వివరాలను ప్రత్యేకంగా వెల్లడించనక్కర్లేదని,జాబితాలో ఎవరినైనా చేర్చక పోవడానికి కారణాలేంటో కూడా చెప్పనక్కర లేదని ఈసీ వాదించడం భాధ్యతా రాహిత్యమేనని పేర్కొన్నారు. కాగా,ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాలను ప్రకటించేటప్పుడు వాటికీ సంభందించిన అన్ని వాస్తవాలను బహిరంగ పర్చాలని సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(సీ) నిర్దేశిస్తోందని,పాలనా పరమైన,అర్ధన్యాయ తీర్మానలకు గల కారణాలేంటో ఆ నిర్ణయాల ప్రభావాలకు లోనయ్యే వ్యక్తులకు వివరించాలని సెక్షన్ 4(1)(డి)స్పష్టికరిస్తోందని దీనికి విరుద్ధంగా రాహుల్ గాంధీ పై ఈసీ ప్రకోపం ప్రదర్శించడం తగదన్నారు. బీహార్ ముసాయిదా జాబితా నుంచి తొలగింపునకు గురైన 65లక్షల మంది వివరాలను బయట పెట్టాలంటూ ఇటీవలా న్యాయ పాలిక(సుప్రీం కోర్ట్ )ఇచ్చిన ఆదేశాలు రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ పోరాటానికి మరింత ఊపిరులుదేటట్లు ఉన్నాయని శ్లాఘిమ్చారు. మరి ముఖ్యంగా సక్రమైన ఓటర్ల లిస్టులు రూపొందించడంలో లోపాలు, ఈవిఎంలు,వివి ప్యాడ్ ల ద్వారా ఎన్నికల నిర్వహణ,కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై కొన్నేళ్లుగా వ్యక్తం అవుతున్న అనుమానాలు,ఆందోళనలు దేశావ్యాప్తంగా వెల్లు వెత్తుతున్న ఈ తరుణంలో లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ ఆధార్ యాత్ర ప్రజా స్వామ్య మూల సూత్రాలకు జీవం పోసేదిగా ఉందని చిన్నారావు ఉద్ఘాటించారు.

## సింహగిరిపై అత్యంత వైభవంగా పునర్వసు హెూమం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, సింహగిరి పైన గంగధార సమీపంలోని ఉప ఆలయం రామాలయంలో శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 20 బుధవారంనాడు పునర్వసు హెూమం అత్యంత శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు ఆదేశాల మేరకు ఆలయ స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేద పండితులు నాదస్వర వేదఘోషల మధ్య ఘనంగా నిర్వహించారు. హెూమం సందర్భంగా శ్రీరామ షడక్షరి పారాయణం, సంక్షిప్త రామాయణ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వాహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బరువు సత్యశ్రీనివాస్, పి.ఆర్.ఓ. నాయుడు, ఆలయ ఉద్యోగులు, భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని శ్రీరాముని దివ్యగుణగణాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతి కలిగినదిగా నిర్వాహకులు తెలిపారు.

## లక్ష్మీ నగర్ కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి నాయకులు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 20 :** ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ఆదేశాలు మేరకు 91వ వార్డు, గోపాలపట్నం, లక్ష్మీనగర్ రిటర్నింగ్ వాల్, కాలువలు, సీసీ రోడ్లు, నిర్మాణ ప్రాంతాలను 91వ వార్డు టీడీపీ అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు, నరవ అనూష, ఏఈ వెంకటలక్ష్మి, అలజింగి శ్రీను, బోనేల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని, తగు చర్యలు త్వరగా చేస్తామని చెప్పడం జరిగింది.

# ఆవిష్కరణలతో ఆంధ్రప్రదేశ్‌కి కొత్త వెలుగులు





## రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా

**గాజువాక :పెన్ పవర్ , ఆగస్టు 20:**అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రానికి అభివృద్ధి కొత్త దిశను చూపుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలోని ఉపకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ"ఈ రోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి. భవిష్యత్తు తరాల కోసం ఈ హబ్ మార్గదర్శక దీపంలా నిలుస్తుంది అని వ్యాఖ్యానించారు .

చంద్రబాబు దూరదృష్టి ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్

ఇరవై ఏళ్ల క్రితం ఐటీ విప్లవాన్ని ఊహించి హైదరాబాదును సాంకేతిక ప్రపంచ పటంలో నిలబెట్టిన చంద్రబాబు గారి దూరదృష్టి, నేడు అమరావతి నుంచి విశాఖపట్నం వరకు ప్రతిఫలిస్తోంది. కృత్రిమ మేధస్సు, స్టార్టప్ సంస్కృతి, వినూత్న వ్యాపారాల దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ఆయన విజన్ వల్ల ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందబోతోంది పల్లా కితాబు నిచ్చారు .

విశాఖపట్నం లో కేంద్రం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన ఆకర్షణ గా

వి ఏం ఆర్ డి ఏ నిర్మించిన ది డెక్ భవనంలో ప్రారంభమైన విశాఖపట్నం ఉపకేంద్రం, సముద్ర తీర పట్టణానికి కొత్త అవకాశాలను తెరుస్తోంది. త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ అడుగుపెట్టడం ఖాయం. విశాఖపట్నం పారిశ్రామిక శక్తిగా మలచడంలో ఇది కీలకమైన అడుగు అని పల్లా అభిప్రాయపడ్డారు.



నారా లోకేష్ కృషితో రాష్ట్ర యువతకు దిశానిర్దేశం చేస్తూ, అమరావతిని క్వాంటం వ్యాలీగా, విశాఖను పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దడంలో మంత్రి నారా లోకేష్ గారి కృషి విశేషం. యువతలో ఉత్సాహాన్ని రగిలిస్తూ, భవిష్యత్తు నాయకుడిగా ఆయన చూపుతున్న సమర్థత ప్రశంసనీయం" అని ,

రతన్ టాటా స్ఫూర్తి తో దేశం , రాష్ట్రం ముందడుగు వేసిందని ,

భారత వ్యాపార రంగానికి మార్గదర్శకుడైన రతన్ టాటా స్ఫూర్తి, నేటి యువతలో ఆవిష్కరణల పట్ల ధైర్యాన్ని నింపుతోంది. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ హబ్, ప్రతి యువకుడి కలలకు కొత్త రెక్కలు ఇస్తుంది అని పల్లా తెలిపారు.

యువతకు పిలుపు

రోజుల్లో ఆవిష్కరణలే భవిష్యత్తు. పశ్చిమ దేశాల యువతతో సమానంగా పోటీపడాలంటే మన తెలుగు యువతా ముందుకు రావాలి. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త, ఒక ఆవిష్కర్త తయారవ్వాలని సీఎం పిలుపునిచ్చారని . అదే ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుంది" అని పల్లా శ్రీనివాసరావు అన్నారు .



# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ -విశాఖలో స్పోక్ సెంటర్ ప్రారంభం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 20 :** యువతకు నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవబోయే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ బుధవారం అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి మయూరి టెక్ పార్క్ నుంచి ప్రధాన హబ్‌తో పాటు విశాఖ కేంద్రంగా వీఎంఆర్డీఏ డెక్ భవనంలో ఏర్పాటు చేసిన స్పోక్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ గ్రోవర్స్, సీడ్స్ అండ్ ఆయిల్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, పలు ప్రజాప్రతినిధు లు, అధికారులు, విద్యావేత్తలు, పారిశ్రామికవే త్తలు పాల్గొన్నారు. ప్రారంభానికి ముందు ఏర్పాటు చేసిన స్టార్టప్స్ ప్రదర్శన స్టాళ్లను నేతలు, అధికారులు పరిశీలించారు.



నష్ట భయాన్ని అధిగమించాలి -విప్ వేపాడ చిరంజీవిరావు

భారతీయుల్లో నష్ట భయాన్ని భరించే శక్తి తక్కు వగా ఉందని, దానిని అధిగమిస్తేనే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని ఎమ్మె ల్సీ, విప్ వేపాడ చిరంజీవి రావు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు బాసటగా నిలు స్తుందనే నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది %-% విప్ గణబాబు

స్పోక్ సెంటర్ రాకతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందని విప్ గణబాబు అన్నారు. "ఒన్ ఫ్యామిలీ %-% ఒన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గతంలో ఇంక్యూబేషన్ సెంటర్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని, ఈ హబ్‌తో పరిస్థితి మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ %-% ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఈ హబ్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది మైలురాయి అవుతుందని, త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు విశాఖకు రానున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్ %-% జిల్లా కలెక్టర్

స్పోక్ సెంటర్ ఉత్తరాంధ్ర పురోగతిలో గేమ్ ఛేంజర్ అవుతుందని కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తెలిపారు. విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, అధికారులు కలిసి సెంటర్‌ను సమన్వయంతో నడిపిస్తారని చెప్పారు. ఏయూ, గీతం, ఐఐపిఇ సంస్థలు నాలెడ్జ్ పార్టనర్లుగా, జీఎంఆర్, దివిస్, ఆర్సెల్లార్ మిట్టల్ ఇండస్ట్రీయల్ పార్టనర్లుగా ఉండనున్నట్లు వివరించారు.



ఎనిమిది సంస్థలతో ఎంఓయూలు

ప్రారంభోత్సవం సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఎనిమిది సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. వాటిలో %ఱఅజు% వైజాగ్, డీప్‌టెక్ నైపుణ్య ఫౌండేషన్, టిహాన్ %××ు% హైదరాబాద్, ఆల్కోవ్ పార్టనర్స్, %×ూూౣ%, అట్లాస్ కాన్సిలియో ప్రైవేట్ లిమిటెడ్, లయా గ్రీన్ వెంచర్స్, %జ××%-యంగ్ ఇండియన్స్ వైజాగ్ చాప్టర్ ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ప్రతినిధి టాటాతేజ, దివిస్ ల్యాబ్స్ డాక్టర్ సురేష్, ఆర్సెల్లార్ మిట్టల్ ఎం.రవీంద్రనాథ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ధనుంజయరావు, గీతం ప్రొఫెసర్ డా. రాజాపప్పు ఐ.ఐ.పి.ఈ, డా. విజయ్ జ్ఞాన పాల్గొన్నారు.



# కొండకించంగి గ్రామంలో వర్షం బీభత్సం- మూడు ఇండ్లకు నష్టం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 20**:అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, జర్రెల పంచాయతీకి చెందిన కొండకించంగి గ్రామంలో భారీ వర్షాల కారణంగా మూడు ఇల్లు కూలిపోయిన దుర్ఘటన చోటుచేసుకుంది.సోమవారం రాత్రి రెండు ఇల్లు కూలిపోగా, మంగళవారం ఉదయం మరో ఇల్లు కూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, స్థానిక సర్పంచ్ నాగరాజు వర్షాభావ పరిస్థితులపై గ్రామస్తుల సమాచారం మేరకు వెంటనే స్పందించి పంచాయతీ అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు.వర్షం కారణంగా పూజారి భీమన్న, జల్లి రాంప్రసాద్, కొర్ర నాగేశ్వరరావు ఇళ్లకు భారీ నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ సందర్శనలో జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు సిహెచ్ అశోక్ భగవాన్, టిడిపి నాయకులు రాజుబాబు, బాబురావు, వి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, విఆర్ఏ అప్పారావు పాల్గొన్నారు. గ్రామస్తుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు వెంటనే స్పందించాలని స్థానిక నాయకులు కోరారు.

# నెలపాడు గ్రామానికి రోడ్డు, స్కూల్ మంజూరు చేయాలంటూ గ్రామస్తుల విజ్ఞప్తి

సొంతంగా రోడ్డు మరమ్మత్తులు చేసుకుంటున్న ప్రజలు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతడా పంచాయతీ సచివాలయం-2 పరిధిలో ఉన్న నేలపాడు గ్రామస్తులు తమ గ్రామ ప్రధాన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రభుత్వానికి మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నేలపాడు గ్రామానికి మట్టి రోడ్డును బ్లాక్‌టాప్ (బీటీ) రోడ్డుగా మారుస్తామని 49 లక్షలు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించలేదని తెలిపారు. వర్షాకాలంలో రోడ్డులు బురదమయమై వాహనాలు నడవలేని స్థితి ఏర్పడిందని, నడకకూ వీలులేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామంలో సుమారు 40-45 ఏళ్లుగా 22 కుటుంబాలు నివసిస్తున్నట్లు పేర్కొంటూ, బీటీ రోడ్డును నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి సహాయం లేకపోవడంతో గ్రామస్తులు సొంతంగా రోడ్డు మరమ్మత్తులు చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో సుమారు 25 మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నప్పటికీ, స్కూల్ లేకపోవడంతో పక్క గ్రామాలకు నడిచి వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు దుస్థితి కారణంగా పిల్లలు పాఠశాలకు వెళ్లడంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే, నెలవారీ రేషన్ సరుకుల కోసం కూడా మూడు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు తెలిపారు.వీరితో పాటు పాల్గొన్న నాని బాబు, మోహన్ తదితరులు మాట్లాడుతూ, "అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. కావున అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి, నేలపాడు గ్రామ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు

# విశాఖలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ పతక విజేతలకు ఘన సన్మానం

భవిష్యత్‌లో రోలర్ స్కేటింగ్‌కు విశాఖ చిరునామాగా మారుతుంది,





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 20 :**ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, విశాఖ జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన స్కేటర్లు, వారికి తర్ఫీదు ఇచ్చిన కోచ్‌లను ఘనంగా సత్కరించారు. బుధవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.వి.జి.ఆర్. నాయుడు (గానబాబు), వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోం దని పేర్కొన్నారు. విశాఖ స్కేటర్లు అంతర్జాతీ య స్థాయిలో పతకాలు సాధించి నగరానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని అభినందించారు. స్కేటింగ్ అభివృద్ధి కోసం వి.ఎం.ఆర్.డి.ఎ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. వి.ఎం.ఆర్.డి.ఎ పార్క్‌లో రూ.3.50 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ బోర్డు నిర్మాణం జరుగుతోందని వివరించారు. స్కేటర్ల ను తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు,ప్రభుత్వ విప్ పి.వి. జి.ఆర్. నాయుడు మాట్లాడుతూ, స్కేటర్లను సత్కరించడం గొప్ప కార్యక్రమమన్నారు. క్రీడాకా రులను ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ స్థాయి పోటీలను విశాఖలో నిర్వహించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో రోలర్ స్కేటింగ్‌కు విశాఖ చిరునామాగా మారుతుంద ని, కొత్త క్రీడా పాలసీ ద్వారా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎఫ్.ఐ ప్రధాన కార్యదర్శి భగీరథ కుమార్, ఏ.పీ.ఆర్.ఎస్.ఎ అధ్యక్షుడు జె. సుధాకర రెడ్డి, కార్యదర్శి థామస్, వి.డి.ఆర్.ఎస్.ఎ అధ్యక్షుడు వై. రమేష్ చంద్ర, కార్యదర్శి శీలం లక్ష్మణ్, కోశాధికారి ఎ. పాల్, సభ్యులు కే. కళ్యాణ్, కె. గంగాధర్, కోచ్‌లు పవన్ కుమార్, సత్యనారాయణ, సింహాద్రి, రాజ్‌కుమార్, చిట్టిబాబు, నయీం తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన స్కేటర్లు హరికమల్, అన్మిష, సాయి సంహిత, గ్రీష్మ, దినేష్, క్షేత్ర, శంకర్, రుశీల్, కైవల్య, జెస్సీ, చైతన్య, కార్తికేయ, మౌనేష్, అభిరామ్ తదితరులను ఘనంగా సన్మానించారు.

# అప్పన్న నిత్య అన్నదానానికి విరాళమిచ్చిన భక్తుడు



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో భక్తులు అందించే అన్నప్రసాదానికి విశేషమైన విరాళాలు వస్తున్నాయి. ఈ క్రమంలో విజయనగరం జిల్లాలోని సాలూరుకు చెందిన నరసింహ విశ్వనాథరాజు, గుణమణి దేవి దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదం కోసం రూ.ఒక లక్ష 116లు) విరాళాన్ని సమర్పించారు. ?ఈ విరాళాన్ని దాతలు నేరుగా ప్రోటోకాల్ ఆఫీసులోని డొనేషన్ కౌంటర్‌లో నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు దాతల దంపతులను అభినందించారు. అనంతరం, వారికి స్వామివారి నిత్య అన్నప్రసాదం బాండ్ అందజేశారు. దాతల దంపతులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించగా, ఆలయ వేదపండితులు వారికి వేదాశీర్వచనాలు పలికారు. స్వామివారి ప్రసాదాలను కూడా వారికి అందించారు. ?ఈ సందర్భంగా ఆలయ ఈఓ త్రినాధ రావు మాట్లాడుతూ శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య అన్నదానంలో భాగస్వామ్యం కావడం అత్యంత పుణ్యకార్యమని, ప్రతి రోజూ వేలాది మంది భక్తులకు కడుపు నిండా భోజనం అందించే ఈ కార్యక్రమంలో దాతలు స్వచ్ఛందంగా పాల్గొనడం ఆనందంగా ఉంది. దాతలందరికీ స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. దాతలు కూడా స్వామివారి సేవలో భాగం అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులందరూ ఈ నిత్య అన్నప్రసాదంలో భాగస్వామ్యం కావాలని ఆలయ అధికారులు కోరారు.

## 85 వార్డ్ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన





**గాజువాక : పెన్ పవర్ ,ఆగస్టు 20** స్థానిక మ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నిధుల ద్వారా 85వ వార్డు ఈ బోనంగి గ్రామంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర చేతుల మీదగా మంచినీరు బోరు ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విందుల రాజు, హాస్పిటల్ డైరెక్టర్ డొక్కా రమేష్ , ఈ బోనంగి సీనియర్ టిడిపి నాయకులు గొల్లవిల్లి నూకరాజు, లేమర్తి ఎక్స్ సర్పంచ్ సిమెంట్ అర్జున, సీనియర్ నాయకులు కమాండో నూకరాజు, పెదపాటి శివరామకృష్ణ,కర్రి అప్పలరాజు, మత్తుర్తి శ్రీనివాసరావు, గొల్లవిల్లు పైడ్రాజు, మంత్రి శివాజీ, లంక శిరీస్, పాలవలస ఈశ్వరరావు, నందమూరి ఈశ్వరరావు, సోమిరెడ్డి కార్తీక్, మంత్రి అప్పారావు, ఈ బోనంగి గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ




**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 20) :**అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా, %శ్రూా% ఈ రోజు మధ్యాహ్నం నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం డియస్పి శ్రీనివాసరావు సమక్షంలో టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మరియు పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సిబ్బంది విధులు పట్ల శ్రద్ధ వహించాలని, పెండింగ్‌లో ఉన్న పాత కేసులను త్వరితగతిన పురోగతి చేయాలని ఎస్పి ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రౌడీషీటర్లపై నిఘా పెట్టి వారిని ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్న ముద్దాయిలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వారిని కోర్టుకు హాజరు పరచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తదుపరి టౌన్ పరిధిలోని ట్రాఫిక్ నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్డిపిఒ, టౌన్ ఇన్స్పెక్టర్‌లకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని, ముఖ్య రహదారుల వద్ద సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా పెంచి వాటి నియంత్రణను పోలీస్‌స్టేషన్ కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేయాలని ఆదేశించారు. అదనంగా, ట్రాఫిక్ నియంత్రణకు మరికొన్ని సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచనలు అందజేశారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి రోజా, ఎమ్మెల్సీ వరద కళ్యాణి



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని మాజీ మంత్రి రోజా, ఎమ్మెల్సీ వరద కళ్యాణి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామి వారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వదిమిచ్చారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో విశాఖపట్నం, అశీల్ మెట్టకు చెందిన వరద కమలాకర్, అపర్ణ దంపతులు స్వామివారి నిత్య అన్నదానానికి రూ.లక్ష, 11వేల 116లను విరాళంగా సమర్పించారు. దంపతులు ఈ మొత్తాన్ని ప్రోటోకాల్ కార్యాలయంలోని విరాళాల కౌంటర్‌లో చెల్లించి రశీదు పొందారు. ఈ సందర్భంగా దేవాలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు దాత దంపతులను సత్కరించి, స్వామివారి నిత్యాన్న ప్రసాదం బాండ్ను అందజేశారు. విరాళం అనంతరం దంపతులు స్వామివారిని దర్శించుకోగా, వేదపండితులు వేదాశీర్వచనాలు పలికి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. దంపతులకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

**వేపగుంట, పెన్ పవర్, ఆగస్టు 20 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరుచున్నాయని సిపిఐ జిల్లా నాయకులు ఆర్. శ్రీనివాస్, వై.రాంబాబు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలో ప్రజల పడుతున్న సమస్యలు పరిస్కారమకై, కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు కొరకై దేశంలో ఎన్డిఏ పాలనలో చేస్తున్నా ఓటు చోరీ, మత విద్వేషాలు, ప్రాంతీయిలా మధ్య కుమ్మలాటలు, దేశంలో పాలనను కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఈ కేంద్ర ప్రభుత్వం ఇమిడిపోయిందని దానిని నుంచి దేశాన్ని కాపాడుకునే అవశ్యకత ప్రతి పౌరుడు, ముఖ్యంగా కమ్యూనిస్తుల భుజాలలపై బాధ్యతఉందని, వీటిపై3 రోజుల పాటు జరిగే మహాసభల్లో వందలాది ప్రతినిధులు పాల్గొని, చర్చలు ద్వారా తీర్మాణాలు చేస్తారని, భవిష్యత్తు ప్రజలు ఎదుర్కొంటున్నా దీర్ఘకాలికా సమస్యలపై పోరుబాటుకు ఉద్యమాలకు శ్రీకారం చూడతారని స్పష్టం చేశారు. మహా సభల గోడ పోస్టర్ లను వేపగుంట జంక్షన్లో చిరు వ్యాపారాస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్థులు శ్రీను, గౌరీ, శంకర్ పాల్గొన్నారు.

## రూ.46.85వేలతో డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి





**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 20 :** జీవీఎంసీ 90వ వార్డ్, బుచ్చిరాజుపాలెం, గవరవీధి నందు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో స్థానిక గౌరి సంఘం మరియు స్థానిక పెద్దలు సమస్యను స్థానిక కార్పొరేటర్ బొమ్మిడి రమణ ద్రుష్టికి తీసుకురాగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు సలహా, సూచనల మేరకు రూ.46.85 వేల రూపాయలు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి, కార్పొరేటర్ బొమ్మిడి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ వర్క్స్ ఏఈ వెంకటలక్ష్మి, వార్డ్ ఇంచార్జి బాబీ, వార్డ్ అధ్యక్షులు శరగడం అరుణ్, పబ్లిక్ వర్క్స్ సూపర్వైజర్ సోమేశ్, రామకృష్ణ, పార్లమెంట్ ఉపాధక్షుడు నరవ పైడిరాజు, మళ్ళ చిన్న అప్పారావు, శరగడం నాయుడు, మళ్ల కనకరాజు, మళ్ల రాజు, జనసేన అధ్యక్షుడు జగన్, దొడ్డి జగన్, వెంకటరావు, కోటి, బి.శివ, కొనతాల శ్రీను, మధు, గౌరీ మహిళా సంఘం సభ్యులు, మాణిక్యం, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, వెంకటలక్ష్మి, మణి పాల్గొన్నారు. పెద్దఎత్తున నిధులు మంజూరు చేసి, సమస్యను తెలియజేయగానే పరిష్కారం చేసినందుకు ఎమ్మెల్యే గణబాబుకి కార్పొరేటర్ బొమ్మిడి రమణకి, కూటమి ప్రభుత్వానికి స్థానిక ప్రజలు పెద్దఎత్తున కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కళ్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.



## లబ్బూరు పిహెచ్సిలో దోమల నివారణ దినోత్సవం

- దోమల నివారణకు ప్రత్యేక చర్యలు.
- లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 20.** మండలంలో గల లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం బుధవారం నిర్వహించారు. సమాజ భాగస్వామ్యంతో దోమలను నివారిద్దమని, దోమలను తరిమికొడదాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా దోమల వల్ల కలిగే వ్యాధులను నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించడమే దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. దోమల వల్ల మనుష్యులకు మలేరియా ఎలా వ్యాప్తి చెందుతాయో శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20 న కనుగొన్నారని తెలిపారు. సార్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఆడ అనాఫిలిస్ దోమలు మలేరియా వ్యాధిని వ్యాపింప చేస్తాయని కనుగొన్న రోజునే ప్రపంచ వ్యాప్తంగా దోమల నివారణ దినోత్సవం జరుగుతుందన్నారు. దోమల నివారణకు నీటి నిల్వలను తొలగించడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం, దోమతెరలు వాడడం ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సబ్ సెంటర్లలో దోమల నివారణ దినోత్సవం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి కాసులమ్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైడే - ఫ్రైడేపాటిద్దాం, వ్యాధులు దూరం చేద్దాం

- శ్రీహరిపురంలో అవగాహన ర్యాలీతో ప్రపంచ దోమల దినోత్సవం




**ములగాడ, పెన్ పవర్,ఆగస్టు 20 :** ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించు కుని జీవీఎంసీ జోన్%-%5బి మల్కాపురం మలేరియా విభాగం ఆధ్వర్యంలో బుధవారం శ్రీహరిపురంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మలేరియా ఇన్స్పెక్టర్ డి. రవికుమార్, 59వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ ఎనాఫి లిస్ దోమ వల్ల మలేరియా వ్యాధి వ్యాపిస్తుం దని, దీనిని సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆ రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుం టున్నామన్నారు. పారిశ్రామిక ప్రాంత పరిధిలోని ఏడు వార్డులలో మలేరియా సిబ్బంది నిరంతరం సేవలందిస్తూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల సహకారంతోనూ అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు కూడా సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకుని, నీటి నిల్వలను తొలగించడం, ప్రతి శుక్రవారం డ్రై డే %-% ఫ్రై డే పాటించడం ద్వారా "సీజనల్ రహిత విశాఖ" సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మలేరియా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ డి. శ్రీనివాసరావు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ తీరానికి మరో ముత్యం సాగర్ నగర్ బీచ్

- సుందరీకరణ పనులకు ఆమోదం త్వరలోఈట్ స్ట్రీట్ నిర్మాణం



**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 20 :** సాగర్ నగర్ బీచ్ అభివృద్ధికి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ.. ఈట్ స్ట్రీట్ నిర్మాణం పై ఎం.వి.పి. కాలనీ క్యాంప్ ఆఫీస్ లో బుధవా రం జీవీఎంసీ జోన్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. రామకృష్ణా బీచ్, రుషికొండ బీచ్ లకు ధీటుగా సాగర్ నగర్ బీచ్ కు టూరిస్టులు వస్తున్న నేపథ్యంలో అందర్నీ ఆకర్షించేలా అభివృద్ధి పనులు ప్రతిపాదించాల న్నారు. రూ. 16 కోట్లతో 800 మీటర్ల పొడవున సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ ప్రణాళిక సిద్ధం చేశామని.. దానికి సంబంధించిన ప్రెజెంటేషన్ ను ప్రదర్శించారు. అటవీ శాఖ భూమి కావడం తో ఆ శాఖ అధికారులతో కూడా చర్చించి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచిం చారు. బీచ్ సుందరీకరణలో భాగంగా ఆలివ్ రెడ్లే తాబేళ్ల జీవన చిత్రాన్ని సాక్షాత్కరించే కేంద్రాన్ని డిజైన్ చేశామని అధికారులు, కన్సల్టెం ట్ ఎమ్మెల్యే గంటాకు వివరించారు. దీంతో పాటు పాత్ వే.. కాఫీ షాప్.. పెవిలియన్.. తాత్కాలిక నిర్మాణాలు.. పార్కింగ్.. వాష్ రూమ్స్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి పారే వాడుక నీరు కనిపించకుండా బాక్స్ కల్వర్ట్ నిర్మించాలని ప్రతిపాదించామని చెప్పారు. అలాగే సాగర్ నగర్ బీచ్ రోడ్ జంక్షన్ లో రూ. 3 కోట్లతో నిర్మించనున్న ఈట్ స్ట్రీట్ లో 18 స్టాల్స్ లో 220 మంది కూర్చునే సౌకర్యం ఉండేలా ప్రణా ళిక రూపొందించామని వెల్లడించారు. ఈట్ స్ట్రీట్ బీచ్ వైపు ఏర్పాటు చేస్తే మరింతగా అందుబాటులో ఉంటుందనే దిశగా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే అధికారులకు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జోన్ -1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, డి.ఇ. టి.మణికుమార్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎసెట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ ఆదిత్య పాల్గొన్నారు.

# చింతపల్లి లో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ






కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపా రాణి రాక

వైసిపి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 21 :-** చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది

ఏజెన్సీప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తిరిగి సాధించాలంటే వంతల సుబ్బారావు నాయకత్వం కీలకమని మాజీ కేంద్ర మంత్రి డా. కిల్లి కృపారాణి స్పష్టం చేశారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ నుండి పాత బస్టాండ్ వరకు గిరిజన దింసానృత్యాలతో భారీ ర్యాలీతో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలవేసి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ . దొంగ ఓట్లతో గెలిచి పరిపాలన చేస్తున్న బిజెపి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని ఎద్దేవ చేశారు స్థానికప్రజలుఉత్సాహంగా తరలివచ్చారు. అనంతరం జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీ ఆల్ఇండియా, ఏపీ పీసీసీ కార్యనిర్వాహక మాజీ అధ్యక్షురాలు సుంకరి పద్మశ్రీ, ఒడిశా మాజీ గిరిజన సంక్షేమ మంత్రి జయరాం పాంగి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గిరిజన గ్రామాలకు విద్య, వైద్యం, రహదారి, పాఠశాలలు, కళాశాలలు వంటి మౌలిక వసతులు లభించాయి. కానీ గత వైకాపా ప్రభుత్వం ఎస్సీ%-%ఎస్టీ ఉప ప్రణాళికను రద్దు చేయడం వల్ల గిరిజన ప్రాంతానికి రావలసిన నిధులు దారి మళ్లాయి అని ఆరోపించారు. జీవో నంబర్%-%3 రద్దు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దూరమయ్యాయని పేర్కొన్నారు. వెంటనే ప్రత్యామ్నాయ జీవో విడుదల చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బాక్సైట్ నిక్షేపాలపై గత ప్రభుత్వం కన్నేసిందని, గిరిజన ప్రాంత వనరులను తరలించడం సమంజసం కాదని కృపారాణి విమర్శించారు. ఈ సందర్భంగా వైసిపి చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబురావు, వివిధ మండలాలకు చెందిన సుమారు 150 మంది వైసీపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరడం సభలో విశేష ఆకర్షణగా నిలిచింది.



కార్యక్రమంలో కడప మాజీ డిసిసి అధ్యక్షుడు జి.శ్రీరాములు, విజయనగరం మాజీ డిసిసి అధ్యక్షుడు రమేష్‌కుమార్, శ్రీకాకుళం మాజీ డిసిసి అధ్యక్షుడు జీవి కేశవరావు, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ మహమ్మద్ జానీ, కాంగ్రెస్ నేతలు కిల్లి రామ్మోహన్‌రావు, కొర్ర చిరంజీవి, మర్రి గురుమూర్తి, శాంతమ్మ, మొట్టడం బాలరాజు, గేమ్మెలి బొజ్జన్న, వంతల శ్రీను, పాంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆడవారి రక్షణ, శక్తి యాప్ పై అవగాహన సదస్సు



- ఉమెన్స్ పిఎస్ డిఎస్పి వేణుగోపాల్
- సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 20 :-** విద్యార్థినులు, మహిళలు తమ ఆత్మరక్షణ కోసం మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావుతో కలిసి బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఒంటరిగా ఉన్నప్పుడు లేదా రహదారులపై నడుస్తున్నప్పుడు కొంతమంది అగంతకులు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేస్తారని, అటువంటి సందర్భాల్లో వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవసరమైతే చట్ట పరిరక్షణను వినియోగించుకోవాలని సూచించారు. మహిళా హక్కులు, చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమాజంలో భద్రతా వాతావరణం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవింద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 41 మంది వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్ చేయాలి



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన కూటమి నాయకులు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 20.** మండలంలో గల 23 పంచాయతీలలో 41 మంది వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలని మండల కూటమి నాయకులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తికు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులకు కొన్ని సాంకేతిక, అనివార్య కారణాలవల్ల లబ్ధిదారులకు పెన్షన్ అందలేదని, రీ వెరిఫికేషన్ చేసి లబ్ధిదారులకు పెన్షన్లు అందే విధంగా చూడాలని కోరారు. చిన్న చిన్న తప్పిదల వల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారని, దీనిపై వెంటనే పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్, వనభసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, జెఎస్ పి ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ, తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షుడు ఏం చిన్ని, వార్డ్ మెంబర్ కే బలరాం తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ప్రైవేటీకరణ పై ఉద్యమానికి వైసీపీ సిద్ధం





జిల్లా వైసీపీ అధ్యక్షులు కె.కె రాజు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 20 :** విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వం చర్యలను అడ్డుకొని వేలాది కార్మిక కుటుంభాలకు అండగా నిలవాలని కోరుతూ బుధవారం సాయంత్రం విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కె.కె రాజు గారినిలి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్ తిప్పల దేవన్ రెడ్డితోలి కలిసి వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశం మన అందరికీ తెలిసినదే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. ఉక్కు కార్మికులు జీతాలుకు ఎటువంటి ఇబ్బం ది లేకుండా సుమారుగా 12వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు రోజువారి విధులు నిర్వహించేవారని వైసీపీ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత ఉక్కు కార్మికుల హెచ్.ఆర్ ఇన్సెంటు లీవ్ అండ్ కాస్మెంట్ తొల గింపు, విద్యుత్ చార్జీల పెంపు, తదితర కార్మికు ల సంక్షేమంపై అనేక కోతలు విధించడమే కాకుం డా వి.ఆర్.ఎస్ పేరుతో అనేకమంది కార్మికు లను తొలగిస్తూ మరల సెకండ్ వి.ఆర్.ఎస్ ను ప్రకటించడం జరిగిందని అన్నారు. అంతేకాకుం డా శాశ్వత ఉపాధి పొందుతున్న కాంటాక్ట్ కార్మికులను ఇప్పటికీ సుమారు నాలుగువేల మంది పైచిలుకు కార్మికులను తొలగించడం జరిగిందని మరి కొంతమందిని ఇంకా తొలగిస్తాం అని నేరుగానే ప్రభుత్వాలు చెబుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రియతమ నేత డాక్టర్ వై.యస్ రాజశేఖర రెడ్డి గారు స్థానిక నిర్వాసితులకు 50% శాశ్వత ఉపాధి కల్పించిన సంగతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు ఆరోజు జిల్లా డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు నేరుగా యాజమా న్యంతో మాట్లాడి శాశ్వత ఉపాధి అవకాశం కల్పించారు కానీ ఇప్పుడు వారిని కూడా తొలగించడం ఆశ్చర్యం కలిగిస్తుంది అని వాపోయారు అంతేకాకుండా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల స్థానాల్లో ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి కాంట్రాక్ట్ కార్మికులను కొనసాగించడం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున ఈ విషయాన్ని మన పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విశాఖ ఉక్కు కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు. యూనియన్ నాయకులతో కె.కె రాజు మాట్లాడుతూ నాడు వైసీపీ ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ చేయాలని కేంద్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడారని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే కార్మిక సంఘాలు ప్రజలతో కలిసి "విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" నినాదంతో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఉద్యమిస్తామని అన్నారు.

ఈసమావేశంలో వైఎస్ఆర్ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ యూనియన్ అధ్యక్షులు కర్రి నాయు డు, ప్రధాన కార్యదర్శి డి వి రమణ, వైఎస్ఆర్ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ యూనియన్ నాయ కులు,ట్రేడ్ యూనియన్ జోనల్ విభాగ అధ్యక్షులు పీ.వీ సురేష్,ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయపురెడ్డి అనిల్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ చెన్న జానకిరామ్, ప్రధాన కార్యదర్శి అల్లు శంకరరావు,ద్రోణం రాజు శ్రీవత్సవ తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే అభివృద్ధి-సువర్ణరాజు





**గోపాలపురం/ద్వారకాతిరుమల పెన్ పవర్ ఆగస్ట్ 20:**కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు.నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట,గున్నంపల్లి సొసైటీల చైర్ పర్సన్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.జనసేన పార్టీకి చెందిన ఈ చైర్ పర్సన్ల ప్రమాణ స్వీకారానికి గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల,ద్వారకాతిరుమల మండలాలకు చెందిన జనసేన నాయకులు,రైతులు,అభిమానుల సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీల అభివృద్ధికి నిరంతరం శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమానికి తరగల్ల శ్రీను,చిలుపురి ఫణి,జుత్తుగ శ్రీనివాసరావు,బందారు పవన్, చోడసాని బాపిరాజు,కలూరి సత్తిబాబు,కూటమి నాయకులు హాజరయ్యారు.

## వరద తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి



పునరావాస కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**కుక్కునూరు,పెన్ పవర్,ఆగస్ట్ 20 :**వరద ముంపు ప్రాంతాలలోని ప్రజలను సహాయ కేంద్రాలకు తరలించి భోజన,వసతి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస కేంద్రాన్ని బుధవారం పరిశీలించి బాధితులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ,వరద సహాయ కేంద్రాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, త్రాగునీరు,టాయిలెట్లు, పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భోజనంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా నాణ్యమైన సరుకులు, కాయగూరలు వాడాలని, నిర్దేశించిన సమయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనాలు అందించాలన్నారు.వరద సహాయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా వైద్య కేంద్రం ఏర్పాటుచేయాలని,వైద్య కేంద్రంలో పాము కాటు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని,సీజనల్ వ్యాధులు,జ్వరం,డయేరియా,తదితర వ్యాధులకు సంబందించిన మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు.వరద సహాయ కేంద్రంలో పరిసరాలలో తప్పనిసరిగా పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని,అంటువ్యాధులు,దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగ్గింగ్ చేయించాలన్నారు.భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్న దృష్ట్యా,వరద ముంపు ప్రమాద పూర్తిగా తగ్గేవరకూ ప్రజలను వరద సహాయ కేంద్రాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు,డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు,తహసీల్దార్, ఎంపిడిఓ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సన్మానం...



**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:** అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ యేసుబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి ఉత్తమ సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవు శ్రీనుబాబు, ఇమ్మిడివరప్పాడు సర్పంచ్ రేలంగి దుర్గారావు, మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, మాజీ ఎంపీటీసీ కైరం సత్తిబాబు, టీడీపీ గ్రామ కమిటీ నంద్యాల దొరబాబు, ఉప సర్పంచ్ గుత్తాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుమ్మళ్ళ సురేష్, కైరం రాము, రంకిరెడ్డి శ్రీను, వై ఎస్ ఆర్ సి పి గ్రామ కమిటీ పరమట శ్రీను, పంచాయతీ కార్యదర్శి సాధనాల విజయ దుర్గ, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి హుండీల లెక్కింపు







**చందన వెంకటేశ్వర స్వామి ఆదాయం 1.42 కోట్ల రూపాయలు,**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 20:**డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుండి 1,19,58,204ల నగదు, అన్నప్రసాదం హుండీల నుండి రూ.22,58,603లు లభించాయి. మొత్తం 28 రోజులకు గాను మొత్తం.1,42,16,807ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.ఆదాయంతో పాటు భక్తులు సమర్పించిన 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి, 10 దేశాలకు చెందిన 46 విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయని ఆయన వివరించారు.హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా అమలాపురం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ వ్యవహరించగా, తనిఖీదారులుగా టీవీఎస్ ఆర్ ప్రసాద్, డి. సతీష్ కుమార్, గోపాలపురం గ్రూప్-3 దేవాలయాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చక స్వాములు, గ్రామ పెద్దలు, శ్రీవారి సేవకులు, పత్రికా ప్రతినిధులు, దేవస్థానం సిబ్బంది హుండీ లెక్కింపులో భాగస్వాములయ్యారు.

## విజయ్ కుమార్ కి స్వాగతం పలికిన జనసేన నాయకులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్ ఆగస్టు20:**ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ శ్రీ పెదపూడి విజయ్ కుమార్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో పర్యటనకు వచ్చిన సందర్భంగా అమలాపురం లో స్వాగతం పలికిన జనసేన నాయకులు. రైతు నాయకులు అయితా బత్తుల ఉమామహేశ్వరరావు, కల్వకొలను తాతాజీ. గోపవరం సొసైటీ అధ్యక్షులు సాక రాంబాబు, ఇసుక పట్ల రఘు బాబు., అమలాపురం మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు పరమట చిట్టిబాబు. నల్లాశ్రీధర్. కోనసీమ రైతులుపాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు

**- దరఖాస్తు చేసుకోవాలని సూచన**

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 20:**జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఉపకార వేతనాలు అందించనున్నట్లు విభిన్న ప్రతిభా వంతుల,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎ.వై. శ్రీనివాస్ తెలిపారు. 9వ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (%ఫ్ట్రజూం://ఎష్ట్రశీశ్రీఖతీంష్ట్రఅజూ ం.ప్త్రశీజ.ఱఅ%) ద్వారా ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ మరియు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్లకు అక్టోబర్ 31లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్: 0884-2352303 ను సంప్రదించాలని సహాయ సంచాలకులు సూచించారు.

## తక్షణమే బోరు మోటారును ఏర్పాటు చేయించిన సర్పంచ్ పరశురామారావు





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:**వేగేశ్వరపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల స్థానిక అరుంధతి పేటలో ఉన్న మంచినీటి బోరు మోటారు మంగళవారం పాడవడం జరిగింది. విషయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావుకి తెలియజేయగా, తక్షణమే స్పందించి దాన్ని బాగు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసినారు. బోరు మోటారు పాడయిన 24 గంటల్లోనే బాగు చేయించి, బాగు చేయించిన బోరు మోటారును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వేగేశ్వరపురం గ్రామ ప్రజలు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాయపాటి లక్ష్మణరావు, పంచాయతీ సెక్రెటరీ ఉబా నందిరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీపట్నం పోలీసుల వేగవంతమైన స్పందన..

- కుటుంబ కలహం తరువాత ఇల్లు విడిచిన యువకుడు..
- 112 కాల్ అందుకున్న వెంటనే శోధన..
- ప్రదీప్‌ను గుర్తించి కుటుంబానికి అప్పగించిన పోలీసులు...
- స్థానికంగా పోలీసుల చర్యలకు ప్రశంసలు...



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు20:**దేవీపట్నం మండలంలోని ఇందకురుపేట గ్రామంలో కుటుంబ కలహం ఒక చిన్న కలకలాన్ని రేపింది.గ్రామానికి చెందిన కామిసెట్టి ప్రదీప్ తన కుటుంబ సభ్యులతో తగాదా ఏర్పడడంతో,వారికి తెలియజేయకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు.ప్రదీప్ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 112 ఎమర్జెన్సీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం కోరారు.సూచన అందుకున్న వెంటనే దేవీపట్నం పోలీసులు వేగంగా రంగంలోకి దిగి శోధన చేపట్టామని ఎస్సై షరీఫ్ అన్నారు.తక్కువ సమయంలోనే ప్రదీప్‌ను గుర్తించి,అతన్ని సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబ సభ్యుల వద్దకు అప్పగించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సందేశమిస్తూ కుటుంబ కలహాలను హింసాత్మకంగా మలచకుండా శాంతియుత పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని,అవసరమైతే పోలీసు సహాయాన్ని పొందాలని దేవీపట్నం ఎస్సై షరీఫ్ సూచించారు.

## కాకినాడలో అండర్-22 జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 20:**జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతి చాంపియన్షిప్ కప్ క్రీడలలో భాగంగా అండర్-22 వయస్సు గల పురుషులు %డ% మహిళల జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21న మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరుకావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమతో పాటు తీసుకురావాల్సిన పత్రాలు: 1. పుట్టినతేది ధృవపత్రం (పంచాయతీ/మున్సిపాలిటీ/కార్పొరేషన్ జారీ చేసినది, 22 సంవత్సరాల లోపు వయసు గలవారికి మాత్రమే అర్హత)

2. ఆధార్ కార్డు (స్థానిక జిల్లా గుర్తింపు కోసం)
3. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు
4. ఈ పోటీలకు కాకినాడ జిల్లా మొత్తంమీద ఆసక్తి గల ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు.